# బీఆర్ఎస్ పాలనలో అన్నివర్గాలకు ప్రాధాన్యం

- బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- నల్లగొండలో ఎన్నికల ప్రచారం

నల్లగొండ, నవంబర్ 21: బీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ సమ ప్రాధాన్యం కల్పించారని బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండ బిలీవర్స్ చర్చిలో మంగళవారం నిర్వహించిన నియోజక వర్గ క్రైస్తవులత సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం క్రైస్తవులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ వారి సంక్షేమం కోసం పాటు పడుతున్నట్లు తెలిపారు. క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్‌తో పాటు క్రైస్తవ భవనాన్ని కూడ నిర్మించి ఇస్తానన్నారు. నియోజకవర్గ క్రిస్టియన్లు ఒక్కతాటిపై నిలిచి తనను మరోసారి గెలిపించాలని కోరారు. తెలంగాణ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డీ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ చర్చి నిర్మాణాలకు అనుమతి ఇవ్వడంతో పాటు క్రిస్మస్ పండుగను ప్రభుత్వమే ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రిష్టియన్లు మరోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ తీగల జాన్ శాస్త్రీ, పాస్టర్లు ఐజక్ రామ్, కన్నడ డేవిడ్, విజయ్, ప్రసాద్ కుమార్, లాజరస్, జాన్‌బాబు, రాజ్ కుమార్, కట్ట మోజెస్, జయ చందు, అనిల్ కుమార్, జక్కయ్య పాల్గొన్నారు.



బార్ అసోసియేషన్ హాల్‌లో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

### ఎల్ఐసీ కార్యాలయంలో..

నల్లగొండ ఎల్ఐసీ బ్రాంచ్-1 కార్యాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఉద్యోగులను ఓట్లు అభ్యర్థించారు. 20ఏండ్లుగా వెనుకబడ్డ నల్లగొండను గడిచిన ఐదేండ్లలో అభివృద్ధి చేశానని మరో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. మరోసారి కారు గుర్తుపై ఓట వేసి తనను గెలిపించాలని కోరారు.

### నా గెలుపులో న్యాయవాదుల పాత్ర ఎంతో ఉంది

రామగిరి : నా గెలుపులో న్యాయవాదుల పాత్ర ఎంతో ఉందని బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ హాల్‌లో మంగళవారం ఉద్యోగులు, న్యాయవాదులను ఓట్లు అభ్యర్థించారు. కరపత్రాలను పంపిణి చేసి తనకు మరో పర్యాయం ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఎన్నికల తరువాత న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉ మ్మడి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు నేతి రఘుపతి, కార్యదర్శి జలిగల రవికుమార్, మల్లేపల్లి ఆదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పంకజ్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకుడు కటికం సత్తయ్యగౌడ్, సుంకరి మల్లేశ్‌గౌడ్, లొడంగి గోవర్ధన్, గోలి అమరేందర్‌రెడ్డి, రజీయెద్దీన్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిక

నల్లగొండ సిటీ: కనగల్ మండలం జి.యడవెల్లి గ్రామానికి చెందిన 150 మంది కాంగ్రెస్ కార్యకర్తలు సింగిల్ విండో చైర్మన్ దోతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నల్లగొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మారగోని వెంకన్న తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లి కార్జున్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

# కాంగ్రెస్‌తో యమ డేంజర్

- ఆ పార్టీ నేతలతో పెద్ద ప్రమాదం పొంచి ఉంది
- డబ్బు మదం, అహంకారంతో మాట్లాడుతున్నరు
- 12 అసెంబ్లీ స్థానాల్లో గులాబీ జెండా ఎగురాలి
- ఉమ్మడి జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ పిలుపు

నల్లగొండ ప్రతినిధి, నవంబర్21(నమస్తే తెలంగాణ): మంత్రి జగదీశ్‌రెడ్డి అధ్యక్షతన మంగళ వారం జరిగిన సూర్యాపేట ప్రజాఆశీర్వాద సభలో కాంగ్రెస్ పాపాలను తూర్పారా పట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ ఆగడాలతో జరిగిన నష్టాన్ని వివరిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సూర్యాపేటకు, తుంగతుర్తికి నీళ్లు రాకుండా నాలుగు దశాబ్దాలు పెండింగ్ పెట్టిందే కాంగ్రెస్ పార్టీ. కరెంటు లేక, మంచినీళ్లు లేక సాగునీళ్లు రాక అంతా గందరగోళంగా ఉండేదని ఆనాటి కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తి చూపారు. తెలంగాణ తెచ్చుకున్నాక రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నీళ్లివ్వాలనుకున్నాం. ఇప్పుడు సంవత్సరంలో పది నెలలు కాల్వల నిండుగా పారుతున్నయ్. కాళేశ్వరం, మూసీ ద్వారా నీళ్లు తెచ్చుకున్నాం. కాంగ్రెసోళ్లు ముక్కుపిండి నీటి శిస్తూ వసూలు చేస్తే దాన్ని రద్దు చేసి ఇప్పుడు ఉచితంగానే నీళ్లుస్తున్నామని సీఎం కేసీఆర్ వివరించారు. సూర్యాపేట ప్రజలు హైదరాబాద్ మోరీలలోని మురుగు నీళ్ల పాపం ఎవరిదీ? ఇదే జిల్లాల్లో మునుగోడు, దేవరకొండల్లో ఫ్లోరైడ్ నీళ్లు తాపించి 1.50 లక్షల మంది బతుకులు ఆగం చేసిందీ ఎవరూ? ఇదంతా కాంగ్రెస్ నేతల పుణ్యామే కదా అని ప్రశ్నించారు. వీళ్లుమంచి నీళ్ల ఎం దుకు ఇవ్వలేదో ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

### డబ్బు మదం, అహంకారం

కాంగ్రెస్ నాయకులు అహంకారంతో అడ్డం పొడుగు మాటలు మాట్లాడుతున్నారు. నిన్న రాజగోపాల్‌రెడ్డి మాట్లాడిండు.. నిన్న నకిరేకల్ పోతే చెప్తున్నారు. మేము గెలిచిన తెల్లారి బిడ్డా మిమ్మల్నందర్నీ రోడ్డు మీద పండ బెట్టి తొక్కుతామని రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతుండు. ఈ డబ్బు మదం ఉన్నోళ్లు.. అహంకారం ఉన్న వీళ్లనే నల్లగొండ శాసకులు అని మండిపడ్డారు. కమ్యూనిస్టు ఉద్యమాలు నడిపిన గడ్డ. భీంరెడ్డి నర్సింహారెడ్డి లాంటి మహానీయులు పనిచేసిన గడ్డ. ఈ గడ్డ మీద ఈ కాంగ్రెస్ దుర్మార్గుల ఆగడాలేందో ప్రజలు ఆలోచించి బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్‌తో పెద్ద ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలను గోల్‌మాల్ చేయడమే తప్పా. ప్రజల బాధలు ఎప్పుడైనా పట్టించుకున్నారా.. అని మండిపడ్డారు. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నేతలు ఎన్నడూ నీళ్ల కోసం కొట్లాడలే. ఈ దద్దమ్మలు 50 ఏండ్లు మనల్ని ఎండబెట్టింది నిజం కాదా అని అన్నారు. ఇవన్నీ గమనంలోకి తీసుకొని దరిద్రపు కాంగ్రెస్‌ను గంగలో పడేసి ఉమ్మడి నల్లగొండలో 12 స్థానాల్లో గులాబీ జెండా ఎగరవేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉద్యమం పుట్టుకురావాలి. డబ్బు కట్టల మదమున్నోడిని కోట్ల విలువ చేసే మీ ఓటుతో దెబ్బ కొట్టాలని కోరారు. కాంగ్రెస్ వచ్చేది లేదు సచ్చేది లేదు. అంత ఒట్టిదే గ్యాస్. 70 నియోజకవర్గాలు తిరిగి చెపుతున్న. మళ్ళా పోయిన సారి కంటే ఇంకో మూడునాలుగు సీట్లు ఎక్కువతోనే 100 శాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తది అని కేసీఆర్ ఢంకా బజాయించి చెప్పారు.

### సభలన్నీ సూపర్ సిక్స్.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత నెల 16న భువనగిరితో మొదలైన ప్రజాఆశీర్వాద సభలు మంగళవారం సూర్యాపేటలో ముగిశాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సభలన్నింటికీ ఊహించినదాని కంటే ఎక్కువ సంఖ్యలో జనం తండోపతండాలుగా తరలొచ్చారు. ఈ సభల్లో కేసీఆర్ ప్రసంగం కూడా జిల్లా ప్రజలను ఆలోచనలో పడేసింది. 50 ఏండ్లు ఏమీ చేయలేని కాంగ్రెస్ కొత్తగా ఏదో చేస్తుందని ప్రజలు మోసపోవద్దని హెచ్చరించారు. కరెంటు, రైతుబంధు, ధరణి లాంటి విప్లవాత్మక పథకాలను సైతం కాంగ్రెస్ పార్టీ ఓర్వలేకపోతుందని మండిపడ్డారు. ఇప్పటికే అమలువుతున్న పథకాలన్నీ కొనసాగాలన్నా.. వాటి లబ్ధి మరింత ప్రజలకు చేరాలన్నా బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కేసీఆర్ ఇచ్చిన పిలుపునకు ఉమ్మడి జిల్లాలో ప్రజల నుంచి మంచి స్పందన కనిపించింది.

### నేడు కేటీఆర్ రోడ్‌షోలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్‌షోలు బుధవారం ఉన్నాయి. మునుగోడులో ఉదయం 11 గంటలకు, నాగార్జునసాగర్‌లో మధ్యాహ్నం 1గంటకు, కోదాడలో మధ్యాహ్నం 3 గంటలకు కేటీఆర్ రోడ్‌షోల్లో పాల్గొననున్నారు. కేటీఆర్ రోడ్‌షోల విజయవంతం కోసం పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం కల్పిస్తున్నాయి. కేటీఆర్ రోడ్‌షోలతో పార్టీ శ్రేణులతో పాటు ముఖ్యంగా యువతలో మరింత జోష్ రానుంది.

# ఓటును సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

రామగిరి, నవంబర్ 21: ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని సరైన విధంగా వినియోగించుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ.కర్ణన్ సూచించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ ఎన్‌జీ కళాశాల వద్ద జిల్లా యంత్రం, జనగణమన ఉత్సవ సమితి ఆధ్వర్యంలోమంగళవారం నిర్వహించిన 'ఎథికల్ ఓటింగ్ ఓటర్' అవగాహన ర్యాలీని, నిత్య జాతీయ గీతాలపనలో పాల్గొన్నారు. అనంతరం జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కుపై ప్రజలలో అవగాహన కల్పించేందుకే జనగణ మన ఉత్సవ సమితి సహకారంతో పట్టణంలో ఒకే సమయంలో 12 కేంద్రాల్లో ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించమన్నారు. ప్రజాస్వామ్యంలో మనకు ఇచ్చిన హక్కు ఓటు దాన్ని అమ్ముకుంటే మిమ్మల్ని మీరు అమ్ముకునట్లేనని అన్నారు. జనగణమన ఉత్సవ సమితి అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కొలనుపాక రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా ఓటింగ్‌శాతం నల్లగొండ జిల్లా నుంచి ఓటర్ నమోదు చేయాలన్నారు. కార్యక్రమంఒ డీఆర్‌డీఏ పీడీ కాళిందిని, జడ్పీ సీఈఓ, స్వీప్ నోడల్ అధికారి ప్రేమ్‌కరణ్ రెడ్డి, మున్సిపాల్ కమిషనర్ కెవి రమణాచారి. డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా పరిశ్రమ కేంద్రంజనరల్ మేనేజర్ కోటేశ్వర్‌రావు, డీపీఆర్వో శ్రీనివాస్, డీఈఓ భిక్షపతి, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వర్‌రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేలా చూడాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్



శిక్షణను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

రామగిరి, నవంబర్ 21: ఎన్నికల విధుల్లో పాల్గొన్న పీఓ, ఏపీఓలు ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సూచించారు. నల్లగొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే పీఓ, ఏపీఓలకు నిర్వహించిన శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఓలు, ఏపీఓలు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలన్నారు. అలాగే ఓటరు జాబితాలోని అంశాలను సరిచూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లోకి యువకులు

నల్లగొండ రూరల్,నవంబర్ 21: మండలంలోని అప్పాజీపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు ఐతరాజు నర్సింహ, గుండాల భిక్షం, పాపమ్మ, పార్వతమ్మ పీఏసీఎస్ వైస్ తవిట కృష్ణ సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పోలె శివాజీ, గంగుల వెంకన్న, సైదులు, కమలాకర్, ఓరుగంటి సంతోష్ , శివ, అమరోజు నగేశ్, కల్లూరి నవీన్ పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న కృష్ణ

### పోలింగ్ శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలి

- జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి

నల్లగొండ, నవంబర్ 21: ఈ నెల 30న జరిగే సాధారణ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో, బూత్‌లో పోలింగ్ శాతం పెరిగేలా చర్యలు తీసుకుంటూ అవగాహన కల్పించాలని జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్ రెడ్డి ఎన్నికల సిబ్బందికి సూచించారు. జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం ఎన్నికల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఓటు హక్కు వినియోగంలో యువతను చైతన్య పరచాలని అన్నారు. ఈ సందర్బంగా దివ్యాంగులకు సంబంధించిన సాక్ష్యం యాప్‌పై పరిశ్రమల శాఖ అధికారి కోటేశ్వర్‌రావు, అందులు ఓటు వేసేందుకు బ్రెయిలీ లిపి ద్వారా వేసే విధానంపై ఐసీడీఎస్ పీడీ క్రిష్ణవేణి సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.


### పత్రిక ప్రకటన

ఇందుమూలముగా నాయొక్క క్లయింటు అయిన శ్రీ సామ నవీన్ రెడ్డి తండ్రి: యాదగిరి రెడ్డి, వ:37, నివాసం: ఇంటి నెం.1-39/1, చిత్తలూరు గ్రామము, శాలీగౌరారం మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ, ప్రస్తుత నివాసం: ప్లాట్ నెం.186 csr కాలనీ, రోడ్ నెం.14, ప్యారడైస్ హోమ్స్ దగ్గర, హయత్ నగర్ కె.వి.రంగారెడ్డి, వారి సూచనలు మేరకు సమస్త ప్రజానీకముకు తెలియజేయునది ఏమనగా,

నా యొక్క క్లయింటుకు సూర్యాపేట టౌన్ మరియు మండలం & జిల్లా, సూర్యాపేట మున్సిపల్ పరిధిలో సర్వే నెం.282లో ఇంటి నెం.1-4-249/95 గల దాని విస్తీర్ణము చ.గ.182-30లు గల ఇల్లు ఆయన పేరుతో సూర్యాపేట సబ్ రిజిస్ట్రారు కార్యాలయం నందు రిజిస్ట్రి కాబడిన డిపోజిట్ ఆఫ్ టైటిల్ డీడ్‌కు హక్కు విడదల దస్తావేజు నెం.4375/2021 ద్వారా ఆయనకు సంక్రమించియున్నది నా యొక్క క్లయింటు తన పనుల నిమిత్తం తేదీ 20-11-2023న సుమారు ఉదయం 10 గంటల సమయంలో నల్లగొండకు వెళ్ళినారు. అక్కడ నాగార్జున కాలనీ ఏరియాలో ఆటోలో ప్రయాణించు సమయంలో పైన ఉదహరించిన ఆస్తికి సంబంధించిన (ఒరిజినల్) డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్‌కు హక్కు విడదల దస్తావేజు నెం.4375/2021 పోగొట్టుకొని యున్నారు. అట్టి దస్తావేజును నా యొక్క క్లయింట్ అయిన శ్రీ సామ నవీన్ రెడ్డి గారు ఏదేని బ్యాంకులకు గాని, ఆర్థిక సంస్థలకుగాని, వ్యక్తులకుగాని, ఏ విధమైన తాకట్టు గాని, కుదవ పెట్టుట గాని చేసియుండలేదు.

ఇట్టి దస్తావేజు ద్వారా ఎవరికైనా ఏ విధమైన హక్కులు సంక్రమించియున్న పక్షంలో ఈ క్రింద తెలిపిన చిరునామాకు సంబంధిత ఆధార ప్రతులతో వారి యొక్క హక్కులు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి (7) రోజులలో తెలుపుకొనగలరు. దారిమాల వచ్చిన ఆక్షేపణలు నా యొక్క క్లయింటును ఏవిదంగా కూడా బాద్యులను చేయజాలవు. అబ్యంతరములు తెలియజేయవలసిన చిరునామా.

సం/- **షేక్ కరీముల్లా,** అడ్వకేట్
సాయి అపార్ట్‌మెంట్ ఎదురుగా, భవాని నగర్,
కోదాడ టౌన్, సూర్యాపేట జిల్లా,
సెల్:9705178603